క్లుప్తంగా

24గంటల విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం విఫలం

మిర్యాలగూడ అర్బన్ : కరెంట్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని, 24గంటల కరెంట్ ఇవ్వడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాదగిరిపెల్లి, శెట్టిపాలెం శివారులో ఎండిపోయిన పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన వెంట రైతులు గువ్వల వెంకటయ్య బంటు సతీష్ దుండిగాల భీమయ్య సలికంటి శీను తదితరులున్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

మిర్యాలగూడ అర్బన్ : విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా నేడు వినియోగదారుల సమస్యలపై ట్రాన్స్‌కో కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు విద్యుత్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు నిర్వహించే సమావేశంలో విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై అధికారులకు దృష్టికి తీసుక వచ్చి పరిష్కారం పొందాలని సూచించారు.

బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా కాంతారావు

త్రిపురారం : మండలంలోని లోక్య తండా గ్రామానికి చెందిన ధనావత్ కాంతారావు త్రిపురారం మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ కాంతారావును యూత్ అధ్యక్షుడిగా ప్రకటించి నియామకపత్రం అందజేశారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ : మండలంలోని ఆయా గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కనూ సిబ్బంది రక్షించాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎఫ్ఏలకు, టీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రతి రోజూ 25మంది కూలీలతో పని చేయించాలన్నారు. గ్రామాల్లో ఎఫ్ఏలు ఆధార్ అతంటికేషన్, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నాటిన మొక్కలకు వాచర్లను నియమించి మొక్కలను నీటిని పోసి సంరక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈసీ కళావతి, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

నెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు

నాగార్జునసాగర్ : అండర్17 స్కూల్‌గేమ్స్ నెట్‌బాల్ క్రీడలో సాగర్‌లోని సెయింట్‌జోసెఫ్, డీఏవీ పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో రాష్ట్ర స్థాయి ఎంపికకు గాను క్రీడా పోటీలు నిర్వహించారు. హిల్‌కాలనీలోని సెయింట్‌జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ఏడుగురు బాలురు బి.లక్ష్మణ్, పి.నాగరాజు, జె.ప్రీతివిరాజ్, కె.జాయ్స్, ప్రణీత్, ఎం.డి.సైఫొద్దీన్, పి.వెంకటసాయి, ఆర్.బాలు, 8మంది బాలికలు ఎండీ.సభనూర్, బి.కీర్తన, జె.సుష్మవిరాజ్, ఎస్.కె.రిజ్వానా, పి.దీప్తి, ఎన్.రమిత, పి.పూజ, బి.మహేశ్వరిలు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరిని ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ అన్నమ్మ,సిస్టర్‌బాలత్రీసా, క్లారా, హనుమకుమార్, పీఈటీ కిరణ్‌లు అభినందించారు. అలాగే హైలాన్‌కాలనీలోని డీఏవి పాఠశాల విద్యార్థులు జి.గగన గీతిక, జి.రేవంత్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను టీ.ఎస్.జెన్కో సీఈ మంగేష్‌కుమార్, ఎస్ఈ బీ రఘురాం, సివిల్ ఎస్ఈ రామకృష్ణారెడ్డి, డీఈవీ ఏఆర్ఓ ప్రసాద్, హెడ్‌మాస్టర్ బల్తజార్, పీఈటీ సాయి కృష్ణలు అభినందించారు.పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో మేలు

త్రిపురారం : కాంగ్రెస్ పార్టీ ప్రకటించి ఆరు గ్యారంటీలతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నీలాయిగూడెంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

- నేటి నుంచి 10తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- ఆర్ఓ కార్యాలయాల్లో ఏర్పాట్లు పూర్తి
- కార్యాలయానికి వంద మీటర్ల లోపు 144 సెక్షన్ అమలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- నామినేషన్ పత్రాలు పూర్తిగా నింపాలి

'సాక్షి'తో మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ ఆర్ఓలు



మిర్యాలగూడ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం



నిడమనూరు రిటర్నింగ్ ఆఫీసర్ (తహసీల్దార్) కార్యాలయంలో పూర్తయిన ఏర్పాట్లు



దేవరకొండ ఆర్ఓ కార్యాలయంలో ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

మిర్యాలగూడ : ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను నేడు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తెలిపారు. గురువారం ఆయన సాక్షికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలను ఆయన మాటాల్లోనే నేటినుంచే నామినేషన్ పత్రాలు జారీ చేస్తాం. అడిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా అందజేస్తాం. దీనికోసం కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశాం. నామినేషన్ పత్రాలు ఈనెల 3నుంచి 10వ తేదీ లోపు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరిస్తాం. ఆదివారం రోజు తప్ప మిగతా రోజుల్లో స్వీకరిస్తాం. సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన స్వీకరంచం. గుర్తిపు పొందిన రాజకీయ పార్టీలైతే ఒక్కరు, గుర్తింపుల లేని, స్వతంత్రులు అయితే పంది మంది ప్రతిపాదించాలి. అభ్యర్థికి మాత్రం రాష్ట్రంలో ఎక్కడైనా ఓటు హక్కు ఉండాలి. ప్రతిపాదించేవారు మాత్రం కచ్చితంగా పోటీచేసే నియోజకవర్గానికి చెందని వారై ఉండాలి.

అఫిడవిట్ తప్పనిసరి



మిర్యాలగూడ రిటర్నింగ్ ఆఫీసర్ చెన్నయ్య

నామినేషన్ పత్రాలతో తప్పనిసరిగా అఫిడవిట్‌ను జత చేయాల్సిఉంటుంది. ఎస్సీ, ఎస్టీలైతే కుల ధ్రువీకరణ పత్రాలు జత చేయాలి. ప్రధానంగా అఫిడవిట్ ఫారం -26ను పూరించాలి. అందులో అన్ని కాలమ్స్‌ను నింపాలని, తెలియని కాలంలో నాట్ అప్లికేషన్, నాట్ నౌన్ అని నింపాలి. నామినేషన్ పత్రంపై, అఫిడవిట్‌పై తప్పనిసరిగా అభ్యర్థి సంతకం చేయాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన, పొందని అభ్యర్థులు ఫాం-ఏ, బీలను తప్పనిసరిగా ఇంక్ సైడ్ కాపీలను ఇవ్వాలని, ఒరిజినల్ ఫారాలు ఇస్తేనే పరిగణిస్తాం. ఇతర నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు పోటీ చేసినట్లయితే తప్పనిసరిగా సర్టిఫైడ్ ఆఫ్ రూల్ సర్టిఫికెట్‌ను జత చేయాల్సి ఉంటుంది. స్థానిక నియోజకవర్గానికి చెందిన వారు వేరే నియోజకవర్గాల్లో పోటీ చేయదలచితే తమను సంప్రదిస్తే వెంటనే సర్టిఫైడ్ కాపీలను అందజేస్తాం. దీనికి గాను హెల్ప్ డెస్కులను అందుబాటులో ఉంచాం. ఎస్సీ, ఎస్టీలు అయితే రూ.5వేలు డిపాజిట్, మిగతా అభ్యర్థులు రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుంది. వీటిని బ్యాంక్ చలానా రూపంలో చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీలు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు జత చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి రెండు స్టాంప్ సైజు ఫొటోలు ఇవ్వాలి. ఒకటి నామినేషన్ ఫారంపై, రెండోది అఫిడవిట్‌పై అతికించాలి. దీంతోపాటు 15 పాస్‌ఫోటోలు కార్యాలయంలో సమర్పించాలి. పాస్ ఫోటోలు కూడా పాస్ ఫొటో సైజులో ఉండాలి. అది కూడా ఫోటో బ్యాక్ గ్రౌండ్ తెల్ల రంగులో ఉండాలి.

వంద మీటర్ల లోపు 144సెక్షన్ అమలు

రిటర్నింగ్ కార్యాలయం నుంచి వంద మీటర్ల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైతే మూడు వాహనాల తోపాటు ఐదుగురిని కార్యాలయంలోకి అనుమతిస్తాం. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు ఎక్కువ మంది వచ్చినట్లయితే ముందు వచ్చిన అభ్యర్థులను వరుస క్రమంలో తీసుకుంటాం. చివరి తేదీన మధ్యాహ్నం 3గంటల వరకు మాత్రమే కార్యాలయంలోకి వచ్చిన అభ్యర్థులను పరిగణలోకి తీసుకోని వారి నామినేషన్లను స్వీకరిస్తాం. ఒక్క నిమిషం ముందుగా గాని ఆలస్యమైనా స్వీకరించం.

41అతి సమస్యాత్మక, 69 సమస్యాత్మక కేంద్రాలు

నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 41 అతి సమస్యాత్మక, 69 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నట్లు గుర్తించాం. నియోజకవర్గంలో ప్రవేశించే ఆయా ప్రధాన గ్రామాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాం. దామరచర్ల వద్ద, తుంగపాడు బందం వద్ద, కుక్కడం, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు వద్ద, ఆలగడప టోల్‌గేట్‌వద్ద ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాం. ఇక్కడ ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నాం.

ఏర్పాట్లు పూర్తిచేశాం



నాగార్జునసాగర్ ఆర్ఓ శ్రీనివాస్

హాలియా, నిడమనూరు : నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ (అదనపు కలెక్టర్) తెలిపారు. ఇప్పటికే ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో కసరత్తు చేశామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వాహణపై ఆయన 'సాక్షి'తో ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. నిడమనూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అభ్యర్థితో పాటు మరో ముగ్గురికి మాత్రమే అనుమతి.

నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు

నియోజకవర్గంలో ఎనిమిది బృందాలు 24/7 విధులు నిర్వహిస్తున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తాం. అభ్యర్థుల ఎన్ని కల ఖర్చుపై ప్రత్యేక పరిశీలన బృందం నిఘా ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలో సరిహద్దుప్రాంతాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం.

299 పోలింగ్ కేంద్రాలు

సాగర్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 299 పోలింగ్ కేంద్రాలను ఉన్నాయి. అందులో కొన్ని ప్రత్యేకంగా మొత్తం మహిళా అధికారులతో నిర్వహిస్తాం. 5 కేంద్రాలను కేవలం దివ్యాంగ ఉద్యోగులతో నిర్వహిస్తాం. ఒక కేంద్రాన్ని యువ అధికారులు, సిబ్బంది నిర్వర్తించనున్నారు. ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. నియోజకవర్గంలో 77 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాం.

నామినేషన్లకు అంతా సిద్ధం



దేవరకొండ ఆర్ఓ శ్రీరాములు

దేవరకొండ : నామినేషన్ స్వీకరణ పూర్తి ఏర్పాట్లు పూర్తి చేశామని దేవరకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఆర్డీఓ, ఆర్ఓ శ్రీరాములు తెలిపారు. నామినేషన్ల స్వీకరణతోపాటు పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించి సాక్షికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వెల్లడించిన వివరాలు ఆయన మాటల్లోనే.. ఆర్ఓ కార్యాలయంలో ఇప్పటికే నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేశాం. నామినేషన్ దాఖలు సమయంలో అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలపై ఇప్పటికే సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాం. శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నాం. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మొత్తం 308పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఆయా కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాం. నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 308 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 86సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అక్కడ పోలీస్‌శాఖ సహకారంతో అదనపు భద్రతను ఏర్పాటు చేయనున్నాం. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ ఉండనుంది. మొత్తం 308పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 31మంది సెక్టోరియల్ అధికారులను నియమించాం.ఒక్కో సెక్టోరియల్ అధికారికి 10నుంచి 12పోలింగ్ కేంద్రాలు కేటాయించాం.

డీసీఎంఎస్ చైర్మన్‌గా నారాయణరెడ్డి ఎంపికపై హర్షం

మిర్యాలగూడ : డీసీఎంఎస్ చైర్మన్‌గా దామరచర్ల సింగిల్‌విండో చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండలో డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ మురళి ఉత్తర్వు పత్రాన్ని నారాయణరెడ్డికి అందజేశారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా నారాయణరెడ్డి ఎంపిక కావడంపై సహకార సంఘం ఉద్యోగులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ఏ హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలి

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఏం నెరవేర్చారో ప్రజలకు చెప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే నివేదితరెడ్డి అన్నారు. వారసత్వ రాజకీయాలు, కుటుంబ రాజకీయాలతో సాగర్‌లో జరుగుతున్న రాచరిక పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం పేరుతో నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో నిడమనూరు మండల కేంద్రం నుంచి చేపట్టిన పాదయాత్ర గురువారం హాలియా పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, యాదవ్, శ్రీనివాస్, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వారసత్వ రాజకీయాలపై పోరు

నిడమనూరు : నాగార్జున సాగర్ నియోజకవర్గంలో వారసత్వ రాజకీయాలపై పోరు సాగిస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. నిడమనూరు నుంచి హాలియాకు సాగర్ బీజేపీ అభ్యర్థి నివేదితారెడ్డి గురువారం కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలను మట్టికరిపిద్దాం అనే నినాదాంతో పాదయాత్రా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, మన్నెం రంజిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హాలియా: పాదయాత్ర చేస్తున్న బీజేపీ అభ్యర్థి నివేదితా రెడ్డి

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరిక



మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లోచేరుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని షాబునగర్, గాంధీనగర్, విద్యానగర్, రాంనగర్, తాళ్లగడ్డ, చైతన్యనగర్ వార్డుల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొలుత ఆయన పట్టణంలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. అలాగే పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భాస్కర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 200మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్లు వెంకమ్మ సోములు, రమేష్, అలివేలుగిరి, లక్ష్మీనారాయణ, నాయకులు కాత్యాయని, సోముసుందర్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, రమేష్, పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ టౌన్ : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం ఆలగడపలో కేంద్ర సాయుధ బలగాలు, రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ఉండేందుకే ఈ కవాతును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సత్యనారాయణ, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులు, ఏఎస్ఐ ఉమాపతిరావులతో పాటు పారామిలటరీ సిబ్బంది ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

పెద్దఅడిశర్లపల్లి : రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కొండమల్లేపల్లి సీఐ రాఘవేందర్‌రెడ్డి, గుడిపల్లి ఎస్ఐ రంజిత్‌రెడ్డిలు కోరారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలైన భీమనపల్లి, వద్దిపట్ల, తిరుమలగిరి, దుగ్యాల, బాలాజీనగర్, పీఏపల్లి, అంగడిపేట ఎక్స్ రోడ్, చింతల్‌తండా, గ్రామాల్లో ఐటీబీపీ స్థానిక గుడిపల్లి పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవండి



పెద్దవూర : పులిచర్లలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా : అన్ని వర్గాలకు ప్రాధాన్యం, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు రావుల లింగయ్య, పంగ లక్ష్మణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో త్రిపురారం పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాం ఆధ్వర్యంలో బడాయి గడ్డకు చెందిన 50కాంగ్రెస్ కుటుంబాలు, నీలాయిగూడెం గ్రామానికి చెందిన 10కాంగ్రెస్ కుటుంబాలు అదే విధంగా పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన 50 కాంగ్రెస్ కుటుంబాలు సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్, త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సుశీల్ నాయక్, పావనగుండ్ల వెంకటాచారి, సైదా నాయక్, కాంతా రావు, చందు నాయక్, శ్రీనివాస్, సైదులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదు

పెద్దవూర : మండలంలోని పులిచర్ల గ్రామానికి చెందిన 50కాంగ్రెస్ కుటుంబాలు గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రికార్ చైర్మన్ రాంచందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అధ్యక్షుడు రవి నాయక్, సీనియర్ నాయకులు డి. శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, అంజి, కొండలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

దేవరకొండ : కాంగ్రెస్ హయాంలోనే దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణానికి చెందిన బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళితో పాటు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన పలువురు స్థానిక కౌన్సిలర్ మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా దేవరకొండ మండల పరిధిలోని పద్మట్‌పల్లి, ఎల్లారెడ్డిబావి, మడమడక, గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, కృష్ణయ్య, నర్సింహారెడ్డి, ఎండీ యూనూస్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ శోభారాణీవీవిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని బాలాజీనగర్, పోతిరెడ్డిపల్లి, తిరుమలగిరి, పుట్టంగండి, పెద్దగుమ్మడం, మేడారం గ్రామాలకు చెందిన సుమారు 300 కుటుంబాలు గురువారం కాంగ్రెస్‌లో చేరాయి. వారికి దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ పార్టీ కండువా కపి ఆహ్వానించి మాట్లాడారు. అనంతరం అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, యల్లయ్య, బోడ్యానాయక్, మధుసూధన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రాంచంద్రూనాయక్, మంగ్తా, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చింతపల్లి : దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో మండల పరిధిలోని నెల్వలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగభషణం, వెంకట్‌రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.



దేవరకొండ : కాంగ్రెస్‌లో చేరిన వారితో అభ్యర్థి బాలునాయక్

చందంపేట : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి దేవరకొండ అభ్యర్థి బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో బిల్డింగ్ తండా సర్పంచ్ సంతోషికిషన్‌నాయక్, రేకులగడ్డ ఉపసర్పంచ్ రావుల శ్రీనివాస్, పాత కంబాల పల్లినుంచి నడింపల్లి సత్యంతో పాటు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. నేరెడుగొమ్ము మండలం కొత్తపల్లి నుంచి మాజీ సర్పంచ్ లోకసాని కృష్ణయ్య ఆధ్వర్యంలో 70 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి.

డిండి : మండల కేంద్రంతోపాటు శేషాయికుంటకు చెందిన 100మంది బీఆర్ఎస్ నాయకులు, పలువురు వార్డు సభ్యులు దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, డివిజన్ నాయకుడు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

మిర్యాలగూడ : జరగనున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని ఆంధ్రప్రదేశ్ సంఘటన మంత్రి మధుకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 25రోజులు బూత్ ఇన్‌చార్జ్‌లు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు శ్రమించి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్, మిర్యాలగూడ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్‌నాయక్, నాయకులు అశోక్‌రెడ్డి, జానకిరాం రెడ్డి, నిమ్మల విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

అభివృద్ధిని గుర్తించి ఆదరించాలి



చింతపల్లి : కిష్టరాయినిపల్లిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

చింతపల్లి : గ్రామాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కిష్టరాయినిపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నట్వ గిరిధర్, సత్తయ్య, మహేందర్, పాల్గొన్నారు.

చందంపేట : తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి అభివృద్ధిని కొనసాగించాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. గురువారం నేరెడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి, బుగ్గతండా, వైజాక్‌కాలనీ, చిన్నమునిగల్, బచ్చాపురం, పెద్దమునిగల్, కొత్తపల్లి, పేర్వాల, గుర్రపుతండా, కేతేపల్లి, నేరెడుగొమ్ము గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి, కేతావత్ బీల్యానాయక్, వడ్త్య రమేశ్‌నాయక్‌లతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య, ఎంపీపీ బాణావత్ పద్మహన్మానాయక్, జెడ్పీటీసీ బాలునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతయ్య, పీఏసీఎస్ చైర్మన్ చిన బాలయ్య, కొండల్‌రెడ్డి, సర్పంచులు నాగునాయక్, బాహోజి, అంజయ్య, పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ మిల్ కాలనీలో ఐదో వార్డుకు చెందిన వల్లూరి శ్రీనుకు కిడ్నీ చెడిపోయి ఇన్‌ఫెక్షన్ రావడంతో సాగర్‌లోని కమలా నెహ్రూ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈవిషయాన్ని స్థానిక టీఆర్ఎస్ నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ కంట్రాక్టర్ దాచిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి(డీవీఎన్‌రెడ్డి)కి తెలియడంతో రూ.10వేలు నగదను వారు ఆర్థిక సాయంగా అందజేశారు. చైర్మనబిన్ని, పార్టీ కార్యదర్శి కాటు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

ఎంకేఆర్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

దేవరకొండ : స్థానిక ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకురాలు శారదాదేవి డాక్టరేట్ పొందారు. జాస్తి రవికుమార్ పర్యవేక్షణలో "ఎ స్టడీ ఆన్ ఇన్వెస్టిమెంట్-బిహేవియర్ ఆఫ్ గవర్నమెంట్ అండ్ ప్రైవేట్ ఎంప్లాయిస్ ఇన్ తెలంగాణ" అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్‌ను పొందారు. ఈనెల 31న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన 83వ స్నాతకోత్సవంలో అమెరికాలోని అడోబ్ సీఈఓ శంతన్ నారాయణ్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. శారదాదేవి డాక్టరేట్ పొందడంపై కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవితో పాటు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

సీజనల్ వ్యాధుల నివారణకు టీకాలు వేయించాలి

మాడుగులపల్లి : గొర్రెలు, మేకల్లో సీజనల్ వ్యాధుల నివారణకు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి వినయ్ కుమార్ సూచించారు. మండలంలోని కుక్కడం గ్రామంలో జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో పెంపకదారుల సంఘం చైర్మన్ శ్రీనివాస్, అసిస్టెంట్ వెటర్నరీ ఆఫీసర్ శ్రీలత, జయమ్మ, పెంపకందారులు పాల్గొన్నారు.